క్లుప్తంగా

చర్లపల్లి ఐఓసీఎల్‌కు ప్రథమ స్థానంపై హర్షం



జ్ఞాపికలను అందజేస్తున్న ఐఓసీఎల్ జనరల్ మేనేజర్ రవికుమార్

కుషాయిగూడ: దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్లో చర్లపల్లి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఐఓసీఎల్) ప్రథమ స్థానంలో నిలిచిందని సంస్థ జనరల్ మేనేజర్ రవికుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. సంస్థకు గుర్తింపు దక్కేందుకు కృషి చేసిన ఐఓసీఎల్ ట్యాంకర్స్ ట్రక్ ఓనర్స్ ప్రతినిధులు, డ్రైవర్లను ఆయన అభినందించారు. జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. డీజీఎం శర్మ, ఆంజనేయప్రసాద్, సిటీ మేనేజర్ కిరణ్‌కుమార్, ప్లానింగ్ అధికారి మధుర, ట్యాంకర్స్ అసోసియేషన్ సలహాదారుడు జనార్దన్, బుచ్చయ్య, బాలగౌడ్, భాస్కరయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో విజేత చర్లపల్లి



ముగింపులో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: సంక్రాంతి పండగ సందర్భంగా శుక్రవారం చర్లపల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. కుషాయిగూడ, చర్లపల్లి జట్లుగా ఏర్పడి తలపడ్డారు. స్నేహపూరిత వాతావరణంలో సాగిన ఈ మ్యాచ్‌లో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ జట్టు చర్లపల్లి విజేతగా నిలవగా కుషాయిగూడ జట్టు రన్నర్‌గా నిలిచింది. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హాజరై విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, కనకరాజుగౌడ్, ప్రభుగౌడ్, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



సుభాష్‌నగర్ వార్డు కార్యాలయాన్ని పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

అల్వాల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితకిషోర్ అన్నారు. సుభాష్‌నగర్ వార్డు కార్యాలయంలో 18వ తేదీన ప్రారంభం కానున్న కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆమె వైద్య సిబ్బందితో కలిసి పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ సుభాష్‌నగర వార్డు కార్యాలయంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం కానుందని, అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, పీఓ మధుసూదన్, ఏఈ అరుణ్, సీఓ సురేష్, స్వరూప, సూపర్‌వైజర్ రషీద, జంగయ్య పాల్గొన్నారు.






ఏవీ ఇన్ఫోస్పైడ్ మైదానంలో పతంగులు పంచుతున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, బీజేఆర్ నగర్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న నందికంటి శ్రీధర్, ఉప్పల్ మిని శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు, అరోరా కాలేజీలో గంగిరెద్దుల విన్యాసాలు

ఖుషీ.. ఖుషీగా..

- స్కూళ్లలో సంక్రాంతి వేడుకలు
- కాలనీల్లో ముగ్గుల పోటీలు
- కైట్ ఫెస్టివల్‌లో యువత జోరు
- పలుచోట్ల గంగిరెద్దుల విన్యాసాలు
- శిల్పారామంలో నృత్యోత్సవాలు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో శుక్రవారం నుంచి సంక్రాంతి సంబురాలు ప్రారంభం అయ్యాయి. 17వ తేదీ వరకు సంబురాలు నిర్వహిస్తామని శిల్పారామం నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు బోగిపళ్లు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. వినయ్ కుమార్ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది.

బీఎల్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో..

బీఎల్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉప్పల్ న్యూభరత్ నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ట్రస్టు వ్యవస్థాక అధ్యక్షుడు టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి హాజరై ముగ్గులను పరిశీలించారు. పోగుల దయాకర్‌రెడ్డి, ఆకుల మహేందర్, అన్య బాలకృష్ణ, కిరణ్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

అరోరా కాలేజీలో..

మేడిపల్లి: పర్వతాపూర్‌లోని అరోరా టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కాలేజీలో స్టూడెంట్ యాక్టివిటీ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

విజయ స్కూల్‌లో..

కాప్రా: కాప్రా విజయ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొల్లి మాధవి హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విజయ స్కూల్ కేలండర్‌ను ఆవిష్కరించారు. స్కూల్ డైరెక్టర్ వీణ, ప్రధానోపాధ్యాయులు పద్మావతి, కరస్పాండెంట్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో మెగా కైట్ ఫెస్టివల్

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏవీ ఇన్ఫోస్పైడ్ మైదానంలో మెగా కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ఫెస్టివల్‌ను మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. పాలకవర్గ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

చిన్నారులకు పతంగుల పంపిణీ

మల్లాపూర్: ఎస్వీ బిల్డింగ్ భవన్‌లో ఎస్వీ చంద్రయ్య సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నారులకు పంతగులను పంపిణీ చేశారు. ఎస్వీ చంద్రయ్య ఫౌండర్ ఎస్వీ కిట్టు, ప్రతినిధులు యాదిరెడ్డి, ఫిరోజ్‌ఖాన్, ప్రవీణ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు..

గౌతంనగర్: సంక్రాంతి పండగ సందర్భంగా నందికంటి శ్రావణ్‌కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 139 డివిజన్ బీజేఆర్ నగర్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మేడ్చల్‌-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ బహుమతులు అందజేశారు.

జేజీఆర్ హైస్కూల్‌లో..

బోడుప్పల్: బృందావన్ కాలనీలోని జేజీఆర్ హైస్కూల్‌లో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ గంగరాజు, ఇన్‌చార్జి విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌లో బీఎల్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



విజయ స్కూల్ కేలండర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ అధికార ప్రతినిధి కొల్లి మాధవి



జేజీఆర్ హైస్కూల్‌లో సంక్రాంతి ముగ్గులు వేస్తున్న విద్యార్థులు



మల్లాపూర్ ఎస్వీ బిల్డింగ్ భవన్‌లో చిన్నారులకు పతంగులను పంపిణీ చేస్తున్న ఎస్వీ కిట్టు

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



ఉప్పల్ యువజనోత్సవాల్లో రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పలువురు వక్తలు అన్నారు. ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో అఖండ భారత యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ యువజన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. రియల్ ఎస్టేట్ సంస్థల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకులు మామిడాల సంతోష్‌రెడ్డిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి ఉన్న సంపద యువత అని, వారు సన్మార్గంలో నడవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొడ్యూసర్ నరుకుడు బిందెల మల్లికార్జున్, కృష్ణ కిషోర్‌రెడ్డి, మోటివేటర్ బీఆర్ షఫీ, బాడీ బిల్డర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

కంటి వెలుగును విజయవంతం చేయాలి

మల్లాపూర్: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఈనెల 18వ తేదీన మల్లాపూర్ కొండిన్య భవన్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని, అవకాశాన్ని మల్లాపూర్ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీర్‌పేట్, హెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, డాక్టర్ మాధవి, ఆస్పత్రి ఫార్మసిస్ట్ రాకేష్, కాలనీ అధ్యక్షులు పద్మారెడ్డి, వాసుగౌడ్, బుసాని రఘు, పీఆర్.ప్రవీణ్, నర్సిరెడ్డి, ముత్యాలు, రాపోలు శ్రీను, ప్రవీణ్, శ్రీకాంత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

సేవా కార్యక్రమాలతో సంతృప్తి

కాప్రా: ఆకలితో అలమటించే వారికి అన్నదానం చేయడంతో పాటు ఇతర సేవా కార్యక్రమాల్లో ఉండే సంతృప్తి వెలకట్టలేనిదని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వెంకట నారాయణరెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ మెల్విన్ జోన్స్ జన్మదిన వేడుకలు శుక్రవారం కుషాయిగూడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏఎస్‌రావునగర్‌లో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి, లయన్స్ హాస్పిటల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు హరీష్‌రెడ్డి, ప్రసాద్, గోపాలరావు, వెంకటేశ్వరరావు, రవీంద్రనాథ్ గుప్త, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏఎస్‌రావునగర్‌లో లయన్ మెల్విన్ జోన్స్ జన్మదిన వేడుకలు

అవకాశాలను వినియోగించుకోవాలి



ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ కె.శివరాం ప్రసాద్ తదితరులు

ఉప్పల్: వడ్రంగి కళాకారులు ప్రభుత్వ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ కె.శివరాం ప్రసాద్ సూచించారు. రంగారెడ్డి జిల్లా శ్రీమద్విరాట్ గాయిత్రి విశ్వకర్మ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో క్లస్టర్ అవగాహన కార్యక్రమాన్ని ఉప్పల్‌లోని జయచంద్ర గార్డెన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వడ్రంగి కళాకారులకు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు. విశ్వకర్మ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గంధాల శ్రీనివాసచారి, వెల్దండ రవీంద్ర చారి, పానుగంటి లక్ష్మణాచారి, శ్రీకాంత్, నరేంద్ర చారి, ఆంజనేయులు సింధుజ తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం ఆధ్వర్యంలో రంగోలి పోటీలు



బీరప్పగడ్డ కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రథమ బహుమతి పొందిన ముగ్గు

ఉప్పల్: ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు వేడుకగా జరిగాయి. ముఖ్య అతిథిగా చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ హాజరయ్యారు. ఉత్తమ ముగ్గును ఎంపిక చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. రంగోలిలో పాల్గొన్న వారికి బహుమతులను ప్రదానం చేశారు. స్థానికులు, బీరప్పగడ్డ కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నుమాయిష్‌లో జైళ్లశాఖ స్టాల్



నుమాయిష్‌లో స్టాల్‌ను ప్రారంభిస్తున్న జైళ్లశాఖ డీజీ డాక్టర్ జితేందర్

కుషాయిగూడ: నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కొనసాగుతున్న నుమాయిష్‌లో తెలంగాణ జైళ్లశాఖ ఆధ్వర్యంలో స్టాల్‌ను ఏర్పాటు చేశారు. జైళ్లశాఖ డీజీ డాక్టర్ జితేందర్ శుక్రవారం స్టాల్‌ను ప్రారంభించినట్లు చర్లపల్లి జైలు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. జైలు ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు మరింత చేరువయ్యేందుకు ఇలాంటి వేదికలు దోహదపడతాయని ఆయన స్పష్టం చేశారు. ఖైదీలు తయారు చేసే ఉత్పత్తులు నాణ్యతతో పాటుగా తక్కువ ధరలకే విక్రయిస్తున్నట్లు తెలిపారు. జైళ్లశాఖ ఐజీ రాజేష్, డీఐజీ మురళిబాబు, వరంగల్ రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీనివాస్, చర్లపల్లి జైల్ పర్యవేక్షణాధికారి సంతోష్ కుమార్‌రాయ్, చంచల్‌గూడ జైల్ పర్యవేక్షణాధికారి శివకుమార్‌గౌడ్, కళాసాగర్, కృష్ణమూర్తి, పరుశరాం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి చేతులమీదుగా విరాళం అందజేస్తున్న రంజిత్‌రెడ్డి

రామంతాపూర్: రామంతాపూర్‌లోని మల్లిఖార్జున స్వామి ఆలయం అభివృద్ధికి దాత మర్రి రంజిత్‌రెడ్డి రూ.లక్షను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతులమీదుగా దేవాలయ ప్రధాన అర్చకులు, మాజీ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మట్కూరి దయాకర్ రెడ్డి, ముత్యాల పాండు, ప్రశాంతి, బాల్‌రెడ్డి, సర్వ కృష్ణయాదవ్, బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, కృష్ణారెడ్డి, ముస్కాక్, రాజు, సంతోష్‌రెడ్డి, శంకర్, జహంగీర్, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈదమ్మకు పూజలు

కాప్రా: ఎల్లారెడ్డిగూడలోని దోబీఘాట్‌లో నూతనంగా నిర్మించిన ఈదమ్మ అమ్మవారి ఆలయంలో వైభవంగా పూజలు నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సంస్కృతి, సంప్రదాయాల మధ్య అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో పూజిస్తారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, సూడుగు మహేందర్‌రెడ్డి, గరిక సుధాకర్, గిల్‌బర్ట్, కృష్ణారెడ్డి, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిగూడ ఈదమ్మ అమ్మవారి పూజల్లో ..

భవన నిర్మాణ కార్మికులకు అండగా..

కుషాయిగూడ: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సహకారం అందజేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. పెద్ద చర్లపల్లి చౌరస్తాలో దుర్గామాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం కేలెండర్‌ను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. అర్హులందరికీ గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎస్ఐ సాయికుమార్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, గిరిబాబు, అనిల్ ముదిరాజ్ పాల్గొన్నారు. చర్లపల్లి ఆర్వోబీ పనుల్లో వేగం పెంచాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సూచించారు. ఆర్వోబీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



చెక్కును అందజేస్తున్న పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తదితరులు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ విహారిక కాలనీవాసులు వి.బుచ్చిరెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.3 లక్షల చెక్కును పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అందజేశారు. 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి, కార్పొరేటర్లు నాయకులు తదితరులు ఉన్నారు.

సీపీఐ సభ్యత్వ నమోదు

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో శుక్రవారం సీపీఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ప్రజల నుంచి స్పందన లభిస్తోందన్నారు. సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామన్నారు. మాచర్ల కనకయ్య, దండు రమేష్, లక్ష్మి, సరస్వతి, సుజాత, ప్రవీణ్, అనసూయ, సంధ్య, కవిత, దాసరి నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



పనులను వేగంగా పూర్తి చేయండి



మచ్చబొల్లారంలో పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని కుటియా టెంపుల్ వద్ద రూ.4 కోట్లతో నిర్మించనున్న బాక్స్ డ్రైన్, రిటైనింగ్ వాల్ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లోనే మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం చేయకుండా త్వరలో పూర్తి చేయాలని అన్నారు. కంటోన్మెంట్ 8వ వార్డు సభ్యులు లోకనాథం, అల్వాల్ సర్కిల్ ఉపకమిషనర్ నాగమణి, ఈఈ, రాజు, ఏసీపీ విజయశ్రీ, డీఈ మహేష్, ఏఈలు రవళి, స్వాతి, అనిల్, ఎస్.ప్రభాకర్, నాయకులు సురేందర్‌రెడ్డి, జయప్రకాష్, శ్రవణ్, శ్రీశైలం, కొండల్‌రెడ్డి, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, బలవంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పరమేష్, శోభన్‌బాబు, మల్లికార్జున్, దేవేందర్, సరిత, కవిత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా..

మౌలాలి: డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో ఆర్‌సీసీ పైప్‌లైన్, ప్రశాంత్‌నగర్‌లో నాలా పనులను శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అధికారులతో కలిసి పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, డీఈ మహేష్, ఏఈ శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, అమీనుద్దీన్, జీఎన్‌వీ.సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, భాగ్యనందరావు, సత్తయ్య, భాస్కర్, ఇబ్రహీం, చందు, సంతోష్, రాందాస్, దినేష్, షకీల్, శైలేందర్, సంతోష్‌నాయుడు, ఆదినారాయణ, నాగరాజు తదితరులు ఉన్నారు.

గొడవలు సృష్టించేవారిపై చర్యలు తీసుకోండి



మేడిపల్లి: కాలనీవాసుల మధ్య వ్యక్తిగత దూషణలు ప్రాంతీయ విభేదాలు సృష్టించేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా ఆరోపణలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ సాయిప్రియ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వనంపల్లి గోపాల్‌రెడ్డి, కాలనీ వాసులు మాట్లాడారు. సాయిప్రియ కాలనీలో నివాసముండే ఆకుల కమలాకర్, డి.రంజిత్ కుమార్ కాలనీ వాట్సాప్ గ్రూపులో స్థానిక కార్పొరేటర్ బైటింటి శారద, ఆమె భర్త బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఈశ్వర్‌రెడ్డిపై వ్యక్తిగత, ప్రాంతీయ విభేదాలు తలెత్తేలా సందేశాలను పంపారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్న కాలనీవాసుల మధ్య గొడవలు సృష్టించేలా వ్యవహరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. సమ్మయ్య చారి, మహేష్, సాగర్‌చారి, వెంకటేష్ చారి, పాండు నాయక్, కొండల్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సంజీవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మోహన్ నాయక్ ఉన్నారు.